శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 12 మే 2022

అసని తుపాను బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలి

* రైతాంగానికి ప్రభుత్వం భరోసా ఇవ్వాలి

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో నెలకొన్న అసని తుపాను ప్రభావం కోస్తా జిల్లాలు... ముఖ్యంగా గోదావరి జిల్లాల మీద తీవ్ర స్థాయిలో కనిపిస్తోందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రకృతి విపత్తు బారినపడే వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. వరి పంట కోత కోసే సమయంలో ఈ విపత్తు రావడం దురదృష్టకరం. అనేక గ్రామాల్లో ధాన్యం కళ్లాల్లోనే ఉండటంతో రైతులు ఆందోళనలో ఉన్న విషయం నా దృష్టికి వచ్చింది. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులకు భరోసా ఇవ్వాలి. ధాన్యం సేకరణలో నిబంధనలు సడలించాలి. ముఖ్యంగా 17 శాతం మించి తేమ ఉండకూడదు అనే నిబంధన ఈ సమయంలో వర్తింపచేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. కాబట్టి తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కచ్చితంగా కొనుగోలు చేయాలి. అసని ప్రభావం వల్ల పండ్ల తోటలు, ఉద్యాన పంటలు వేసిన రైతులు కూడా దెబ్బ తిన్నారు. పంట నష్ట పరిహారాన్ని తక్షణమే లెక్కించి వాస్తవ నష్టానికి అనుగుణంగా పరిహారం ఇవ్వాలి. తీరంలోని మత్స్యకార గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ళు దెబ్బ తిన్నవారిని ఆదుకోవాలి. జనసైనికులు, పార్టీ నాయకులు బాధితులకు బాసటగా నిలవాలని జనసేనాని కోరారు.

ప్రజలకు వైద్య సేవలు అందించటంలో అంతులేని నిర్లక్ష్యం

* సెక్యూరిటీ గార్డులు... స్వీపర్లే వైద్యులా?
* వైద్య ఆరోగ్య శాఖను నిర్వీర్యం చేసిన ఘనత శ్రీ జగన్ రెడ్డిదే

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలు రోజు రోజుకీ దిగజారుతుండటం వైసీపీ సర్కార్ వైఫల్యాన్ని సూచిస్తోందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో విమర్శించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు వైద్యం చేయడం వల్ల శ్రీ రామకృష్ణ అనే లెక్చరర్ మృతి చెందిన ఘటన శోచనీయం. ప్రమాదంలో గాయాల పాలై వచ్చిన వ్యక్తికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నిండు ప్రాణం పోయింది. సమయానికి అంబులెన్సులు రావు... ఆసుపత్రికి వస్తే వైద్యం చేయరు. ఇన్ పేషెంట్లకు బెడ్ కేటాయించరు. ఫుట్ పాత్ మీదే ఉంటూ వైద్యం తీసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కనీసం చనిపోయిన వారిని తరలించేందుకు వాహనాలు ఇవ్వరు. ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకొంటున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డిలో కనీసం చలనం రావడం లేదు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆయన ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం అవుతోంది. ఈ శాఖను నిర్వీర్యం చేసిన ఘనత శ్రీ జగన్ రెడ్డిదే. కేంద్ర ప్రభుత్వం నుంచి రూరల్ హెల్త్ మిషన్, అర్బన్ హెల్త్ మిషన్ పథకాల ద్వారా రూ.వేల కోట్ల నిధులు వస్తుంటే.. వాటిని ఎటు మళ్లిస్తున్నారో వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కోవిడ్ మృతులకు ఇవ్వాల్సిన ఆర్థిక సాయాన్ని కూడా పక్కదారి పట్టించినవాళ్ల నుంచి వైద్య సేవలు ఆశించడం అత్యాశే అవుతుంది. ప్రభుత్వం నుంచి వైద్య సేవలు పొందటం ప్రజలకు ఉన్న హక్కు. ఈ సేవలు అందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించి విచారణ చేపట్టాలని శ్రీ నాదెండ్ల మనోహర్ కోరారు.

అరెస్ట్ అయిన బాబు పాలూరు మరియు జనసైనికులకు సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా: మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక మాఫియా చేస్తున్న ఆగడాలపై మన్యం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు మరియు జనసైనికుల.. మీద పోలీసులు అక్రమ కేసులు పెట్టి, అరెస్టయిన జనసేన నాయకులను.. పార్వతిపురం జనసేన పార్టీ కార్యాలయంలో "జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు డోల రాజేంద్రప్రసాద్ గారి ఆధ్వర్యంలో.. జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, వంక నరసింగరావు, మర్రాపు సురేష్, దంతులూరి రామచంద్ర రాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు), మిడతాన రవికుమార్ కలిసి మంగళవారం ఉదయం పరామర్శించి వారికి మద్దతు తెలపడం జరిగింది. అనంతరం జరిగిన ఘటనపై, అక్రమంగా కేసులు పెట్టి, జనసేన నాయకులను కొట్టి, దుర్భాషలాడిన సీఐ, ఎస్.ఐ ల పై తగుచర్యలు తీసుకోవాలని.. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది..

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 12 మే 2022

పొత్తులపై వైసిపి నాయకుల మాటలు అర్ద రహితం: రాయలసీమ జనసేన

శతఘ్ని న్యూస్: పొత్తుల వైసిపి నాయకుల మాటలు అర్ద రహితం అని, వాళ్ళు ఎం మాట్లాడుతున్నారో వాళ్ళకే ఎరుక అని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి అన్నారు. బుధవారం కమ్మవీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రదాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అడపా సురేంద్ర మాట్లాడారు.

ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ విధానంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కలిసి వచ్చే వారితో పొత్తు వుంటుందని పవన్ కళ్యాణ్ చెబితే దానిపై పెడార్థాలు తీసుకుని చేసే విమర్శలకు తాము కూడా సమాధానం చెప్పగలమని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు తోట కళ్యాణ్, గజ్జెలు రెడ్డప్ప, ప్రదీప్ కుమార్ రెడ్డి, గ్రానైట్ బాబు, మారప్ప నాయక్, శివ, ఆనంద్ సాయి, నాగ, శంకర, సంజీవ్, మూర్తి, అంజి, జయనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీం పిడికిలి పోస్టర్లను ఆవిష్కరించిన గరివిడి జనసేన

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడిలో బుధవారం జనసేన నాయకులు సిగా తవిటి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన 30 కోట్ల విడుదల కార్యక్రమమునకు జమ్ము ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జమ్ము ఆదినారాయణ మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు అండగా చనిపోయిన కౌలు రైతులకు 3000 మందికి 30 కోట్లు రూపాయలు ప్రకటించిన సమాచారాన్ని ప్రజలలోనికి తీసుకు వెళ్లాలని.. రైతు భరోసా యాత్రకు మద్దతుగా టీం పిడికిలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది.

ఈ సందర్భంగా ఎప్పటినుంచో ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గానీ మరియు జిల్లాలో మంత్రులుగా గానీ ఉన్నప్పటికీ ఇప్పటికీ కనీసం తన సొంత నిధులు నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టని వైనం మనమందరం చూస్తున్నాము. అలాగే ఎన్ని ప్రభుత్వాలు మారినా అన్నం పెట్టే రైతులు పరిస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో రైతులు పట్ల, వారు ఎదురుకుంటున్న సమస్యలు పట్ల అవగాహన ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు మాత్రమేనని, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలనే మంచి ఉద్దేశంతో తన కష్టార్జితం నుంచి 30 కోట్ల రూపాయలు అందిస్తున్న మనసున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ గారని కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసే ఏకైక పార్టీ జనసేన మాత్రమేనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిగ తవిటినాయుడు, దన్నన యేసు, యడ్ల సంతోష్, మహంతి సూర్యనారాయణ, మొయిద శ్రీరామ్, ముల్లు జగదీష్, పిన్నింటి సాయి, కే.ఎల్. నరసింహమూర్తి, చందక బాలకృష్ణ, పొగిరి శ్రీరామ్, రామునాయుడు, దాసరి పైడితల్లి, గొల్లబాబు మరియు నాలుగు మండలాల జనసైనికులు పాల్గొన్నారు.

వైసీపీ కి మద్దతు ఇవ్వాలని భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తులకు అండగా బెజవాడ దినేష్

శతఘ్ని న్యూస్: పీలేరు నియోజకవర్గం, వాయల్పాడు జనసేన మండల కమిటీ సభ్యులు పత్తేపురం కి చెందిన బాలు, శివ, నరేష్ లను స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి మరియు వైసీపీ నాయకులు ఉద్దేశపూరితంగా, కక్షసాధింపు చర్యలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్లకు సంబంధించిన బిల్లులను రాకుండా ఇబ్బందులకు గురి చేయటమే కాకుండా వైసీపీ కి మద్దతు ఇవ్వాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. విషయం తెలుసుకొని జనసేన పార్టీ పీలేరు ఇన్ ఛార్జ్ బెజవాడ దినేష్ బాధితుల ఇంటికి వెళ్లి ధైర్యం నింపి, జనసేన పార్టీ ఎల్లవేళలా మీకు తోడుగా ఉంటుంది అని భరోసా ఇచ్చి.. చట్టప్రకారం లబ్ధిదారులకి రావాల్సిన బిల్లులను వచ్చేలా అధికారులతో మాట్లాడి తగుచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి వచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కార్యదర్శి ఆర్ కే బాటసారి, వాయల్పాడు మండల ఇంచార్జి మండెం కిషోర్, ఉపాధ్యక్షుడు అమ్మిట్టి సందీప్ కుమార్, నిమ్మనపల్లి మండల ఇంచార్జి ప్రదీప్ సింగ్, మండల కమిటీ సభ్యులు భాస్కర్, హర్ష, పవన్, ప్రశాంత్, బాలరాజు, గురు ప్రసాద్, వేణు, దిలీప్, సాయి, భరత్, బాలాజీ, ధనుష్, సుకు కుమార్, రాజ్ కుమార్, రెడ్డి శేఖర్, ప్రసాద్, ప్రియాంక పాల్గొన్నారు.



టీం పిడికిలి పోస్టర్లను ఆవిష్కరించిన పాలకొండ జనసేన

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో టీమ్ పిడికిలి రైతు భరోసా యాత్ర పోస్టర్లను జనసేన నాయకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎన్ని రాజు ఆవిష్కరించారు.

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న 3000 మంది కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం కోసం అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు ఇస్తూ.. ఆ కుటుంబ సభ్యుల్లో మనోధైర్యాన్ని కల్పిస్తూన్నారు. గత టీడీపీ ప్రభుత్వం, ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం చెయ్యలేని పనిని చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజల్లో ఒక మార్పుకు శ్రీకారం చుట్టింది ఈ రైతు భరోసా యాత్ర అని జనసేన నాయకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎన్ని రాజు అన్నారు.

జనసేన పార్టీ ఎన్.ఆర్.ఐ విభాగం జనసైనికుడు రాజా మైలవరపు ఆధ్వర్యంలోని టీం పిడికిలి వారు రూపొందించిన జనసేన పార్టీ రైతు భరోసా పోస్టర్లను రాష్ట్రంలోని 175 నియోజక వర్గాలకు పంపిచండం జరిగింది. అదేవిధంగా పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జనసేన పార్టీ నాయకులు టీమ్ పిడికిలి కోఆర్డినేటర్ మత్స పుండరీకం ఆధ్వర్యంలో రైతు భరోసా యత్ర పోస్టర్ ఆటోలకు, గొడలకు అతికించారు. ఈ కార్యక్రమంలో టీమ్ పిడికిలి నియోజకవర్గ సభ్యులు పోరెడ్డి ప్రశాంతి, పొట్నూరు రమేష్, గొర్ల మన్మధ, కడగల హరికృష్ణ, కర్నేన పవన్ సాయి, బి.పి.నాయుడు, కంటు మురళి, వావిలపల్లి నాగభూషన్ తదితర నియోజకవర్గం జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 12 మే 2022

మహిళా భద్రతను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో వరుస అత్యాచారాలకు కారణాలేంటి? అన్నెం పున్నెం ఎరుగని పసిపిల్లల నుండి మహిళల దాకా, మృగాళ్ల బారిన పడడానికి కారణాలేంటీ? ఈ అత్యాచార ఘటనలను అరికట్టలేమా? ఈ అకృత్యాలను అరికట్టడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంత? ఇప్పటి ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆడబిడ్డలను కాపాడలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా అనవసరమన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు ఆడపిల్లలకు తిరిగే స్వేచ్ఛనివ్వాలి. ఎవరైనా ఆడబిడ్డ వైపు తప్పుగా చూస్తే గుడ్లు పీకేయాలని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. సుగాలి ప్రీతి తల్లికి ఇచ్చిన మాటను కూడా జగన్ ప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయింది. పవన్ కళ్యాణ్ గారి పోరాటాన్ని దిగివచ్చిన ప్రభుత్వం సిబిఐ ఎంక్వైరీ వేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేదు. 2019లో రాష్ట్రంలో, మహిళలపై అకృత్యాలు 7% పైగా పెరిగాయని, నేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో చెబుతోంది. అంటే జగన్ గారి ప్రభుత్వం మహిళల రక్షణ గురించి ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోలేదని తేల్చి చెబుతోంది. నేనున్నా, నేను విన్నా, గన్ కంటే ముందు జగన్ అంటూ పెయిడ్ కార్యకర్తలతో ఒక ఊత పదం జనాల్లోకి వదిలి, "సంపూర్ణ మద్యపాన నిషేధం" చేస్తానని, తద్వారా అక్కచెళ్ళమ్మల ఇంట్లో ఆనందం చూపిస్తానని అన్నారు. అధికారంలోకి రాగానే, బెల్టు షాపులు మాత్రమే మూయించి, మద్యం అమ్మకాలు తమ చేతుల్లోకి తీసుకుని, పిచ్చి పిచ్చి బ్రాండ్లను ఆంధ్రా యావత్తూ అమల్లోకి తెచ్చి, తాను చెప్పేది వేరే, చేసేది వేరే అంటూ ఫక్తు రాజకీయ నాయకుడి అవలక్షణాన్ని రాష్ట్ర ప్రజలకు సిగ్గులేకుండా చూపించారు. రాష్ట్రంలో, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు గల ముఖ్య కారణం జగన్ ప్రభుత్వం. తన బినామీల ద్వారా అమ్ముతున్న బూమ్ బూమ్ లాంటి పిచ్చి బ్రాండ్ల వల్లనే అని భోగట్టా! ఇలాంటి బ్రాండ్లు తాగి, ఆ మత్తులో కన్నూ మిన్నూ కానకుండా ఆడపిల్లలపై మందు రాయుళ్లు చేసే అత్యాచారాలకు జగన్ గారి ప్రభుత్వానిదే పూర్తి భాధ్యత. కృష్ణా నది ఒడ్డున ఒక జంట మీద జరిగిన దాడి. కాబోయే భర్తను దారుణంగా కొట్టి, మహిళపై మద్యం మత్తులో ఇద్దరు దుండగులు చేసిన అత్యాచార ఘటన. ఆ ఇద్దరిలో ఒక నిందితుడ్ని ఇప్పటిదాకా పట్టుకోలేక పోవడం జగన్ ప్రభుత్వ అసమర్థతకు మచ్చుతునక. తెలంగాణా రాష్ట్రంలో జరిగిన ఒక దారుణ ఘటన, తన సొంత సోదరికి జరిగినట్టుగా బిల్డప్ ఇచ్చి, చలించిపోయిన(ట్టు) జగన్ రెడ్డి, ఆవేశంతో ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టం–2019 'ఏపీ 'దిశ' యాక్ట్ పేరుతో అసెంబ్లీలో "దిశ" చట్టాన్ని తెచ్చారు. ఇది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆమోదం పొంది రెండేళ్లు కావస్తోంది. మరి ఎంతమందికి న్యాయం జరిగింది? దిశా చట్టంలో ఏం చెప్పారు? "దిశా చట్టం" ఈ చట్టంలో అతి ముఖ్యమైన విషయం, "మహిళలపై లేదా ఆడపిల్లలపై అత్యాచార కేసుల్లో, నేరం జరిగినట్లు నిర్ధారించే ఖచ్చితమైన ఆధారాలు గనుక ఉంటే, రేపిస్టులకు 21 రోజుల్లోపే కోర్టులు మరణశిక్ష విధిస్తాయి" దిశ చట్టం అమలు కోసం రాష్ట్ర స్థాయిలో ఇద్దరు మహిళా అధికారులను నియమించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా దిశ పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేశారు. అప్పటికే ఉన్న మహిళా పోలీస్ స్టేషన్లను దిశ స్టేషన్లుగా తీర్చిదిద్దారు. ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేస్తామని ఈ చట్టంలో ప్రతిపాదించారు. మహిళలకు సంబంధించిన దాడులు, వేధింపుల కేసుల్లో వారం రోజుల్లో పోలీసుల దర్యాప్తు, ఆ తర్వాతి 14 రోజుల్లో ప్రత్యేక కోర్టు విచారణ ముగించేయాలని ఈ చట్టంలో పేర్కొన్నారు. అంటే, ఈ చట్టం ప్రకారం, అత్యాచార ఘటన జరిగిన 21 రోజుల్లో తీర్పు ఇవ్వాలి. ఈ చట్టంలో లోపాలు ఉన్నాయని, తాము చేసే సూచనలు తప్పకుండా పాటించాలని కేంద్రం ఈ చట్టాన్ని తిరిగి రాష్ట్రానికే వెనక్కు పంపితే, జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటిదాకా పట్టించుకోలేదు. "దిశా చట్టం" చేశారు, ఆర్భాటంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేశారు గానీ, పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా ఎంతమంది పోలీసులు ఉండాలి, మహిళలపై జరిగే దాడులను అరికట్టేందుకు ఎలాంటి సదుపాయాలు ఉండాలి, ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు ఎన్ని నిధులు అందజేయాలి, పోలీస్ వ్యవస్థను ఎలా ఆధునీకరణ చెయ్యాలి అన్న మాటలే మరిచిపోయారు. మన రాష్ట్రవ్యాప్తంగా దిశ చట్టం ఆమోదించిన తర్వాత, డిసెంబర్ 12, 2019 నుండి ఇప్పటి వరకూ వెయ్యికి పైగా లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. కానీ ఈ కేసుల్లో నిందితులకు గత చట్టాల ప్రకారమే శిక్షలు పడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం మాత్రమే ఒక వ్యక్తికి ఉరిశిక్ష విధించారు. ఈ ఘటనలో వీడియో సాక్ష్యాలతో సహా అన్ని ఆధారాలు ఉన్నా కూడా, ఆ వ్యక్తిపై కేసులో తీర్పు ఇవ్వడానికి పట్టిన కాలం ఒక సంవత్సరం. మహిళలపై జరిగే నేరాల్లో, ఆధారాలు ఉన్నా చట్టాల అమల్లో వైసీపీ ప్రభుత్వం ఎంత దారుణంగా వెనుకబడి ఉన్నదో చెప్పడానికి ఇదే అతి పెద్ద ఉదాహరణ. చట్టాలు పక్కాగా అమలు చెయ్యాలి అంటే అందుకు తగ్గ పోలీసుల సంఖ్య కూడా ఉండాలనేది ముఖ్యమంత్రికి తెలియని విషయమేమీ కాదు. 2020 అక్టోబర్ 21 న, పోలీస్ సంస్మరణ సభలో ప్రతీ ఏడాది ఆరువేల మంది పోలీసులను రిక్రూట్మెంట్ చేసి, పోలీసులపై పనిభారం తగ్గిస్తామని చెప్పిన సీయం జగన్, మూడేళ్లలో ఒక్క పోలీస్ రిక్రూట్మెంట్ కూడా ప్రకటించకుండా అటు నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి రగిలించి, ఇటు శాంతి భద్రతలను పాటించే పోలీసులపై తీవ్ర పెనుభారం మోపారు. ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని అంతకన్నా ఎక్కువ భాద్యతారాహిత్యంతో మన మరో మహిళా హోమ్ మంత్రి వనిత గారు పబ్లిగ్గా శెలవియ్యడం, ఆంధ్రా ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం! అత్యాచార భాదితులకు సుమారు 120 కోట్లు పరిహారం కింద చెల్లించామని హోమ్ మంత్రి గారు గొప్పగా చెప్పుకోవడం, మహిళా లోకానికి తీవ్ర అవమానం, దారుణాతి దారుణం! చేతగాని వైసీపీ ప్రభుత్వ పాలనలో, ఆంధ్రాలో రాష్ట్రంలో పెరుగుతున్న అత్యాచారాల కట్టడికి పోలీసు ఉన్నతాధికారులే ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గౌరవ హైకోర్టు వారు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను సుమోటోగా తీసుకోవాలనీ, మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఒక గొప్ప సూచన ఇచ్చారు. మానవతా దృక్పథంతో ఈ సూచన అమలు చేస్తే, మహిళలపై జరిగే అత్యాచారాలు కొంతవరకైనా అరికట్టవచ్చు. మాజీ మంత్రి అవంతి నుండీ తాజా మంత్రి అంబటి వరకూ మహిళల పట్ల వారి నైజం సోషల్ మీడియాలో ఉన్న ప్రతీ ఒక్కరికీ తెలుసు. ఇలాటి వారికి ఉన్నత పదవులిచ్చి, వారికి పోలీసులను శాసించే స్థాయికి తెచ్చిన జగన్ గారి నాయకత్వంలో మహిళల కు రక్షణ దొరుకుతుంది అననుకోవడం మూర్ఖత్వమే అవుతుంది. అందుకే... పాలన మారాలి. "తప్పు చేస్తే తన తలైనా తెగి పడాలి" అనే పవన్ కళ్యాణ్ గారి ధీరోదాత్త నాయకత్వం రావాలి. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలా: క్రియా:" అంటూ పద్యాల్లో మాత్రమే ఆడవారిని పూజించే రోజులు చుడాల్సి వస్తుంది. మృగాళ్ల చేతుల్లో బలైపోయిన సుగాలి ప్రీతి లాంటి ఆడపిల్లలకు న్యాయం చెయ్యాలి అంటూ దశాబ్దాల పాటు పోరాడుతూనే ఉండాల్సి వస్తుంది. ఈ కార్యక్రమానికి ఎస్ వి బాబు, బత్తిన హరి రామ్, కూనసాని నాగబాబు, పండమనేని శ్రీనివాస్, ర్యాలీ సత్యనారాయణ, పుప్పాల పాండురంగారావు, జన్యువుల నాగబాబు, కొప్పి నీటి శివమణి, పుల్లేటి దుర్గారావు, చీర్ల నవీన్ కృష్ణ, జోగి రవీంద్రబాబు, కూనపరెడ్డి రంగయ్య, బత్తిన రమేష్, బత్తిని నరేష్, శిరం సంతోష్, వాసన కుమారస్వామి, కనపర్తి వెంకన్న, బోయన నరేంద్ర, పినిశెట్టి రాజు పెద్ద ఎత్తున జన సైనికులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలి: కొట్టే వెంకటేశ్వర్లు

శతఘ్ని న్యూస్: కాపు సంఘ నాయకులు పెద్దన్న పాత్ర పోషిస్తూ బీసీ, ఎస్సీ లతో పాటు అన్ని వర్గాలను కలిపి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు కోరారు. నూతనంగా ఎన్నికైన కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు పూసల మల్లేశ్వరరావును బుధవారం శాలువతో అభినందించి కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

ఆక్సిడెంట్ అయిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించిన జనసేన కార్పొరేటర్

శతఘ్ని న్యూస్: విశాఖపట్టణం, గాజువాక, 64వ వార్డ్ యారడ గ్రామంలో కమ్యూనిటీ హల్ శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్తున్న కార్పొరేటర్ గోవిందరెడ్డి మార్గం మధ్యలో గంగవరం రోడ్డులో బోలెరో బైక్ ఆక్సిడెంట్ అయ్యి రక్తపుమడుగులో పడివున్న సమ్మిడి రమణ (దిబ్బపాలెం గ్రామస్తుడు) అనే వ్యక్తిని చూసి ఎవరు పట్టించుకోకపోవడంతో కార్పొరేటర్ గోవింద్ రెడ్డి వెంటనే స్పందించి హుటాహుటిన హాస్పిటల్ కి తరలించి వైద్యులతో చర్చించి వైద్యం చేయమని చెప్పటం జరిగింది, అలాగే పోలీస్ వారికి కూడా ఇన్ఫర్మేషన్ ఇవ్వడం కూడా జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 12 మే 2022

కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్న జనసైనికుడికి అండగా నూజివీడు జనసేన

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నూజివీడు నియోజకవర్గం, వలసపల్లి గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్న జనసైనికుడు గోపి వారి కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన నాయకులు గునుకుల శశితేజ 12,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు, మండల అధ్యక్షుడు అబ్బూరి రవికిరణ్, మండల నాయకులు కుమ్ముకురు సురేష్, పల్లి రాజు జనసైనికులు పాల్గొన్నారు.

సాయిప్రతాప్ కాలనీ వాసుల సమస్యలు తీర్చండి: రామ శ్రీనివాసులు

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, టీ సుండుపల్లి మండలంలోని రాయవరం గ్రామంలో.. జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయవరం, పించ క్రాస్ మధ్యలో ఉన్న సాయిప్రతాప్ కాలనీలో ఉన్నటువంటి 20 కుటుంబాల నివాసితుల.. సమస్యలను వివరిస్తూ.. రహదారి సంబంధిత అధికారులు ఇక్కడ స్పీడ్ బ్రేకర్, హెచ్చరిక బోర్డ్, ప్యాసంజర్ల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఆర్.టీ.సీ.బస్ లు ఆపడానికి బస్ స్టాప్ తక్షణమే ఏర్పాట్లు చేయాలని అభ్యర్థిస్తూ.. అలాగే నిత్యం వాహనాలు రద్దీగా తిరిగే రహదారిలో 20 రోజుల వ్యవధిలో సుమారు 8 పైన ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ నుండి 100 మీటర్ల దూరంలో ఉన్న పిహెచ్ సీ ప్రభుత్వ ఆసుపత్రి సిబంది ద్వారా ఎంక్వయిరీ జరిపి ఆ సమస్యలు గుర్తించి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

పార్థసారథి కుటుంబ సభ్యులను పరామర్శించిన పోలిశెట్టి చంద్రశేఖర్

శతఘ్ని న్యూస్: రామచంద్రపురం పట్టణము జనసేన నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి నారపరెడ్డి పార్థసారథి కుటుంబ సభ్యులను రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ వెళ్లి పరామ్శించడం జరిగింది.

పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి హఫీజ్ ఖాన్ కి లేదు: పవన్ కుమార్

శతఘ్ని న్యూస్: కర్నూలు: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ కి లేదని, నీ స్థాయి తెలుసుకొని మాట్లాడు అని కర్నూలు జిల్లా జనసేన నాయకులు పవన్ కుమార్ అన్నారు. కర్నూలు నగరంలోని మంగళవారం జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ.. మీ పైన పోటీ చేయడానికి మా జనసైనికులు చాలని పవన్ కళ్యాణ్ గారు అక్కర్లేదన్నారు. ముందుగా మూడు రాజధానుల పేరుతో కర్నూలు నగరంలో రెండు సార్లు భారీ ర్యాలీలు పాలాభిషేకాలు చేసిన మీరు మూడు రాజధానులలో భాగంగా కర్నూలుకు న్యాయ రాజధాని ఎప్పుడు తీసుకొస్తున్నారో చెప్పాలన్నారు. అలాగే కర్నూలు నగరంలో చిన్నారి ప్రీతి బాయ్ కేసును అప్పజెప్పాం.. సిబిఐ నిందితులకు శిక్ష పడే విధంగా లోతుగా విచారణ చేస్తుందని చెప్పి ప్రెస్ మీట్స్ పెట్టి ప్రచారం చేయడం జరిగింది, మరి ఇప్పటి వరకు కూడా ఈ కేసులో నిందితులను ఎందుకు ప్రభుత్వం శిక్షించ లేదన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

జనసైనికుని కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చిన శ్రీమతి సయ్యద్ కాంతిశ్రీ

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, జి సిగడం మండలం ,మెట్టవలస గ్రామంలో మన జనసైనికుడు కిల్లరి అప్పలనాయుడు (25) ప్రమాదవశాత్తూ బైక్ ఏక్సిడెంటులో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల నియోజకవర్గం నాయకురాలు శ్రీమతి సయ్యద్ కాంతిశ్రీ అతని కుటుంబం సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థికసాయం అందించడం జరిగింది. ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరుపున మేము మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, బాబాజీ, రమణ, సూర్యారావు, సాయి, చందు, ఉమ, చంటి జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 12 మే 2022



పవనిజం శివాజి సర్కిల్ ఆధ్వర్యంలో సూరాడ సత్తిబాబు జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ధవళేశ్వరం గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సూరాడ సత్తిబాబు పుట్టినరోజు సందర్భంగా... పవనిజం శివాజి సర్కిల్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో రోడ్ సైడ్ ఉన్నటువంటి పేదలకు, వృద్ధాశ్రమాల్లో ఉన్నటువంటి వృద్ధులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం జనసైనికులు పాల్గొనడం జరిగింది.

శ్రీ కుంతీదేవి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పోలిశెట్టి చంద్రశేఖర్

శతఘ్ని న్యూస్: రామచంద్రపురం పట్టణము గుళ్ళ వారి వీధిలో శ్రీ కుంతీదేవి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. జనసేన నాయకులు 3 వ వార్డు కౌన్సిలర్ అంకం శ్రీనివాసరావు, ఏరుపల్లి ఎంపిటిసి సాక్షి శివకృష్ణ కుమార్, రాంబాబు నాయుడు, కొలగాని సతీష్ తదితర గుళ్ళ వారి పేట జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేసేది ఎప్పుడు...?

శతఘ్ని న్యూస్: మదనపల్లె, మేము అధికారంలోకి రాగానే అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు, చదివిన చదువులను పరిగణనలోకి తీసుకుంటాం. కాంట్రాక్టులో పనిచేస్తున్న వారిలో వీలైనంత ఎక్కువమందిని రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి పాదయాత్రలో హామీ ఇచ్చారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత సర్వీస్ ను బట్టి వీలైనంత మందిని రెగ్యులరైజ్ చేస్తాం అని కూడా చెప్పారు. ఎన్నికలకు ముందు విడుదల చేసిన మేనిఫెస్టో లోని ప్రతి మాటను నిలబెటకపోగా ప్రజలను నానా విధాలుగా బాధలకు గురి చేస్తున్నారు. ఒకసారి మంత్రుల కమిటీ వారికి సలహాలు ఇచ్చేందుకు మరో అధికారులు కమిటీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. పక్కనున్న తెలంగాణలో ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మన రాష్ట్రంలో మినిమం టైం స్కేల్ అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న రెగ్యులర్ ఉద్యోగులకు లభించే సదుపాయాలు కాంట్రాక్టు వారికి అందడం లేదు. ప్రభుత్వంలో 13,671 మంది ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేషన్లు కలిపితే 50 వేల వరకు ఒప్పంద ఉద్యోగులు ఉంటారు. మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి దాదాపు మూడేళ్లు అధికారుల కమిటీ నివేదిక సమర్పించే గడువు మరో రెండేళ్లు అవుతోంది. ఇంతవరకు దీనిపై నిర్ణయం తీసుకోలేదు. అధికారంలోకి వస్తే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడంతో నమ్మి వెంట నడిచిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎదురుచూపులు మాత్రమే మిగిలాయి... వైద్య ఆరోగ్య శాఖలో కొందరు పదవి విరమణ పొందుతున్నారు. ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదు .ప్రభుత్వంలో పని చేసే వారిలో అత్యధికంగా 6400 మంది వరకు బోధన విభాగంలోనే ఉన్నారు వీరికి ఏడాదికి పది సెలవులు మాత్రమే ఇస్తున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ వచ్చేసరికి సర్వీసు పునరుద్ధరణ అవుతుందో లేదో అని ఎదురు చూడాల్సిన దుస్థితి వస్తోంది. పిఎఫ్ సదుపాయం లేదు. ఆరోగ్యకార్డులు ఇవ్వడం లేదు. ఇది మన రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు చేసిన న్యాయమని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి దారం అనిత అన్నారు.

టీం పిడికిలి పోస్టర్లను ఆవిష్కరించిన కొత్తచెరువు జనసేన

శతఘ్ని న్యూస్: పుట్టపర్తి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు అండగా తలపెట్టిన రైతు భరోసా యాత్రకు మద్దతుగా టీం పిడికిలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన ఆటోస్టికర్లు మరియు వాల్ పోస్టర్లు పుట్టపర్తి నియోజవర్గం కొత్తచెరువులో మండల అధ్యక్షులు పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించి ప్రజలకు తెలియపరచే విధంగా ఆటోలకు అతికించడం జరిగింది. జనసేన రైతు భరోసా యాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందనను ప్రజలకు చేరువ కాకుండా ఈ అధికార పక్షం కుటిల రాజకీయాలు చేస్తూ విమర్శలు చేస్తోంది వాటిని ఇప్పుడు తిప్పికొట్టే విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పూల వెంకటేష్, పసుపులేటి సూర్యనారాయణ, డి. నరేంద్ర, నిజాం వలి, సల్లప్ప, పూల రెడ్డప్ప, కిరణ్, రమేష్, చాంద్ భాష, కుల్లాయప్ప, రాధాకృష్ణ, ప్రవీణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళ వివాహానికి జనసేన ఆర్థికసాయం

శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, గాజువాక నియోజకవర్గం, 88 వ వార్డు యాదవ్ జగ్గరాజు పేట గ్రామంలో గత 20 సంవత్సరాల నుంచి సుకన్య ఇద్దరు కుమార్తెలతో జీవనం సాగిస్తూ మొదటి కుమార్తె సరిత వివాహం చెయ్యడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ గుర్తించి, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన కుటుంబంగా భావించి సోదరి వివాహానికి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్దన శ్రీకాంత్ వారి కుటుంబంతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఒక సోదరిగా మీకు మావంతు బాధ్యతగా సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తో మీకు ఎటువంటి అవసరం ఉన్నా మీకు జనసేన కుటుంబం ఉందని మర్చిపోవద్దని మీకు ఎల్లవేళలా తోడుగా ఉంటాము అని భరోసా ఇవ్వడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో చిన్న, అశోక్, చలం, ఉపేంద్ర, కన్నారావు, జీవన్, బాలు, హేమంత్, గోపి, శ్రీను, నాయుడు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

టీం పిడికిలి వారి కౌలు రైతు భరోసా యాత్ర గోడ పత్రికలు ఆవిష్కరించిన పిడుగురాళ్ల జనసేన

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న కౌలు రైతు భరోసా యాత్ర గోడ పత్రికలను పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామశెట్టి రమేష్ పార్టీ ఆఫీసు నందు విడుదల చేశారు.. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను ఆదుకునే నిమిత్తం ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయంతో పాటు వారికి నేనున్నాను అంటూ.. భరోసా కల్పిస్తున్నారు అని అధికారంలో లేకపోయినా కోట్ల రూపాయలు సొంత డబ్బుతో నిత్యం ప్రజల కోసం తపించే పవన్ కళ్యాణ్ గారిని రానున్న రోజుల్లో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భయ్యవరపు రమేష్, పెడకొలిమి కిరణ్ కుమార్, గుర్రం రామకోటేశ్వరరావు, బేతంచెర్ల ప్రసాద్, నాగేశ్వరరావు, పరమేష్, అంబటి సాయి, మల్లెల రామాంజి, షేక్ వలి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన పోలిశెట్టి చంద్రశేఖర్

శతఘ్ని న్యూస్: రామచంద్రపురం, గంగవరం మండలం పాత కోట గ్రామం గాలి ధనలక్ష్మి ఇటీవల స్వర్గస్థులైనారు. వారి కుమారుడు కోటేశ్వరరావుని వారి కుటుంబసభ్యులను రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కలసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గాలి రాము, ఏరుపల్లి పంపిటిసి సాక్షి శివకృష్ణ కుమార్, చెల్లూరి భీమేశ్వరరావు, రాంబాబు నాయుడు, పాతకోట గ్రామం జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.